# ప్రారంభం ఘనం.. పనులే శూన్యం

## బీటీ రోడ్డు పనులు ప్రారంభించేదెప్పుడో?

ఖాసీంపూర్ తండాలో ఇంకా ప్రారంభం కాని బీటీ రోడ్డు పనులు

నిజాంపేట, డిసెంబర్ 14: మండలంలోని ఖాసీంపూర్ తండా నుంచి తిప్పనగుల్ల వరకు బీటీ రోడ్డు మంజూరైంది. ఈ రోడ్డుకోసం రూ.1.60 కోట్ల నిధులు కేటాయించారు. గత నెల 25న ఖాసీంపూర్ తండాలో బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రోహిత్‌రావు శంకుస్థాపన చేశారు. 20 రోజులు గడుస్తున్నా ఆ బీటీ రోడ్డు పనులు మాత్రం నేటికీ ప్రారంభం కాలేదు. మట్టి రోడ్డు స్థానంలో బీటీ రోడ్డు నిర్మించడంతో తమ సమస్య తీరుతుందని తండావాసులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ స్పందించి బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మెదక్, డిసెంబర్14, (నమస్తే తెలంగాణ): జిల్లాలో గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ శనివారం ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రంలో మౌలిక వసతులు, మెడికల్ కిట్, బయోమెట్రిక్ పరికరాలు, సీసీ కెమెరాలను పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాన్ని సూచించేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 15, 16 తేదీల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 5855 మంది అభ్యర్థులు 16 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్‌ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఏడుపాయల్లో ఘనంగా పల్లకీ సేవ

ఏడుపాయల్లో ఘనంగా పల్లకీ సేవ

పాపన్నపేట, డిసెంబర్ 14: ఏడుపాయల వనదుర్గా భవానీ మాతకు పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం ఘనంగా పల్లకీ సేవ చేశారు. అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఊరేగించారు. కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్యశ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసశర్మ, యాదగిరి, రవి, మహేశ్, నరేశ్ పాల్గొన్నారు.

# పరిస్థితి విషమించి కూలీ మృతి

చిన్నశంకరంపేట, డిసెంబర్ 14: దవాఖానలో చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి కూలీ మృతి చెందినట్లు ఎస్సై నారాయణ శనివారం తెలిపారు. మండలంలోని చెన్నాయపల్లికి చెందిన ఆనందం(49) తాపీ మేస్త్రీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 9వ తేదీ సోమవారం గ్రామంలో ఓ ఇంటి వద్ద పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కట్టెలపై నుంచి కిందపడ్డాడు. కుటుంబ సభ్యులు మెదక్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అందించారు. శనివారం ఉదయం వేకువజామున చాతిలో నొప్పి వస్తున్నదని ఆనందం తెలుపడంతో కుటుంబ సభ్యులు నార్సింగిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యలో మృతి చెందాడు. భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మనహరాబాద్, డిసెంబర్ 14 : రోడ్డు దాటుతున్న మహిళను బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాయిపల్లిలో శనివారం జరిగింది. మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం .. రామాయిపల్లికి చెందిన కటికెల రేణుక (38) గ్రామ సమీంలోని ఇండస్ మెడికేర్ కంపెనీలో పనిచేస్తున్నది. ఎప్పటిలాగే శనివారం ఉదయం 5.40 గంటలకు రోడ్డు అవతల ఉన్న కంపెనీకి డ్యూటీకి బయలుదేరింది. ఈ క్రమంలో రామాయిపల్లి గ్రామానికి చెందిన అలిబాద సందీప్ తన పల్సర్ బైక్‌పై మేడ్చల్ నుంచి తూప్రాన్ వైపునకు వస్తున్నాడు. రోడ్డు దాటుతున్న రేణుకను గమనించకుండా ఢీకొట్టాడు. దీంతో రేణుకకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలైన రేణుకను తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే తీవ్రగాయాలపాలై మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. అలిబాద సందీప్ అజాగ్రత్తగా, అతివేగంగంగా బైక్ నడిపి తన అత్త మృతికి కారణమయ్యాడని, అతనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతురాలి అల్లుడు దాసారం మధుబాబు మనోహరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నాణ్యమైన భోజనం అందించాలి

నర్సాపూర్‌లో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, డిసెంబర్ 14: విద్యార్థులకు హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సూచించారు. శనివారం నర్సాపూర్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించిన లాంచ్ ఆఫ్ కామన్ డైట్ మెనూ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కామన్ డైట్‌ను ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ శిల్పావళి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, శేఖర్, ప్రసాద్, రమణ గౌడ్, భిక్షపతి, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు చిత్రపటం బహూకరణ

మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి సీహెచ్ సాకేత్ ఎమ్మెల్యే సునీతా

నర్సాపూర్: చిత్రపటాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డికి అందజేస్తున్న విద్యార్థి సాకేత్

లక్ష్మారెడ్డి చిత్రపటాన్ని తన చేతులతో వేసి ఎమ్మెల్యేకు కానుకగా అందజేశాడు. నర్సాపూర్ సమీపంలో అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో సీహెచ్ సాకేత్ 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఎమ్మెల్యే కామన్ డైట్ ప్రారంభోత్సవానికి పాఠశాలకు వెళ్లిన సందర్భంగా సాకేత్ చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు కానుకగా అందజేశాడు. విద్యార్థి సాకేత్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

### పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, డిసెంబర్ 14: పెద్దశంకరంపేటలోని బీసీ హాస్టల్‌లో మెనూ చార్జీల అమలును తహసీల్దార్ గ్రేసీబాయి ప్రారంభించారు.

### కొల్చారంలో..

కొల్చారం, డిసెంబర్ 14 కొల్చారం బీసీ హాస్టల్‌లో ఎంపీడీవో కృష్ణవేణి, రంగంపేట ఎస్సీ హాస్టల్‌లో తహసీల్దార్ గఫర్ మియా నూతన మెనూను ప్రారంభించారు.

### చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, డిసెంబర్ 14: వసతి గృహంలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య తెలిపారు. చిన్నశంకరంపేటలోని ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో మెస్‌చార్జీల పెంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో దామోదర్, వార్డెన్లు తులసీదాస్, దర్శన్ పాల్గొన్నారు.

### పాపన్నపేటలో..

పాపన్నపేట, డిసెంబర్ 14: పాపన్నపేటలోని కేజీబీవీ, సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో డీఎల్పీవో సురేశ్ బాబు కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నయీం, వార్డెన్లు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 1816 కేసులు రాజీ

మెదక్ అర్బన్: మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

నర్సాపూర్: మాట్లాడుతున్న న్యాయమూర్తి రుబీనా ఫాతిమా

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, డిసెంబర్ 14: జిల్లా న్యాయస్థానముల సముదాయంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1816 కేసులు రాజీ చేసుకున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద తెలిపారు. ఈ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, మోటార్ వెహికల్, బ్యాంకు, ఫైనాన్స్‌కు సంబంధించిన కేసులు, కుటుంబ తగాదాల కేసులు, రాజీ అయ్యే కేసులను రాజీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాజీయే రాచమార్గమని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జితేందర్, జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్‌చంద్రగౌడ్, న్యాయవాదులు జనార్దన్ రెడ్డి, బాలయ్య, రామ్‌శర్మ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రేమానురాగాలతో కలిసి మెలిసి ఉండాలి

నర్సాపూర్, డిసెంబర్ 14: ప్రేమానురాగాలతో కలిసి మెలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్, మెదక్ సీనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి రుబీనాఫాతిమా సూచించారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో నర్సాపూర్ కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగ్గ కేసుల్లో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకుని కేసులు తొలిగించుకోవచ్చన్నారు. ఈ రోజు మొత్తం 139 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీ రాఘవేంద్ర, ఏజీఎల్ సుధాకర్, డీఎస్పీ తూప్రాన్ వెంకట్‌రెడ్డి, తూప్రాన్ సీఐ రంగాకృష్ణ పాల్గొన్నారు.

# ఎకో టూరిజం స్పాట్‌గా అర్బన్ పార్కు అభివృద్ధి

నర్సాపూర్ అర్బన్ పార్కులో గ్యాలరీని పరిశీలిస్తున్న మంత్రి కొండా సురేఖ

వినతిపత్రం అందజేసిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

- కావాల్సిన నిధులు మంజూరు చేస్తా
- రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ

నర్సాపూర్, డిసెంబర్14: నర్సాపూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో నిర్మించిన అర్బన్ పార్కును ఎకో టూరిజంగా అభివృద్ధి చేస్తామని అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం నర్సాపూర్‌లోని అర్బన్ పార్కును మంత్రి సందర్శించి, మొక్కలు నాటారు. అనంతరం అర్బన్ పార్క్ క్లాక్ టవర్‌పై నుంచి అడవి అందాలను వీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 4,300 ఎకరాల విస్తీర్ణంలో నర్సాపూర్ అడవి ఉన్నదని, ఇందులో 600 ఎకరాల్లో అర్బన్ పార్కు ఏర్పాటు చేశారన్నారు. విజిటర్స్ ద్వారా అర్బన్ పార్కుకు ఇప్పటివరకు రూ.53,98,770 వచ్చాయని, అందులో వివిధ పనులకు రూ.35,38,812 ఖర్చు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.18,59,958 బ్యాలెన్స్ ఉన్నాయన్నారు. విజిటర్స్‌ను ఆకర్షించేలా వివిధ రకాల కార్యక్రమాలు చేయాలని సూచించారు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో అర్బన్ పార్కు ఉన్నందున పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. నాణ్యమైన గాలి, సహజ వనరులు ఉన్నందున అర్బన్ పార్కు ఇంకా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. అర్బన్ పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని, ఇక్కడ ఏమేమి కావాలో డీఎఫ్‌వో ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, డీఎఫ్‌వో జోజీ, ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎఫ్ఆర్‌వో అరవింద్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, నాయకులు మల్లేశం, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలో మంజూరైన నిధులివ్వాలని వినతి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ మున్సిపాలిటీకి మంజూరు చేసిన నిధులు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.25 కోట్లు, టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.30.95 లక్షలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిలిపేసిందన్నారు. నిధులు వెంటనే మంజూరు చేయాలని ఆయనతో పాటు కౌన్సిలర్లు కోరారు.

## నేడు తూప్రాన్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు రాక

తూప్రాన్, డిసెంబర్ 14: తూప్రాన్ పట్టణానికి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం రానున్నారని మాజీ జడ్పీటీసీ రాణీ సత్యనారాయణ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపల్‌లోని తాతబాపన్‌పల్లి సమీపం లో ఉన్న అయ్యప్ప మందిరంలో నిర్వహించే అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొననున్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు రావాలని కోరారు.

## హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ: కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్,డిసెంబర్14: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-2 పరీక్షల విధుల్లో సంబంధిత శాఖల అధికారులు నిమగ్నమై ఉన్నందున ప్రజావాణికి అందుబాటులోఉండరని తెలిపారు. ప్రజలందరూ కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్‌లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

## ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు



ఆయిల్‌పాం మొక్క నాటుతున్న డాక్టర్ రంగనాయకులు

చిన్నశంకరంపేట, డిసెంబర్ 14: ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని సాంకేతిక సలహాదారుడు డాక్టర్ రంగనాయకులు, మేనేజర్ కృష్ణ తెలిపారు. శనివారం మండలంలోని మడూరు శివారులో కుమార్‌గౌడ్‌కు చెందిని పదికరాల పొలంలో ఆయిల్‌పాం మొక్కలు నాటారు. మొక్కలను ఎలా నాటాలి, యాజమాన్య పద్ధతులు నీరు, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. మూడు నెలల్లో టన్నుకు 6వేలకు పైగా ధర పెరిగిందని, నవంబర్‌లో టన్నుకు రూ.1269 పెరిగి రూ.2041కి చేరిందన్నారు. ఎలాంటి సందేహాలున్నా మండల వ్యవసాయాధికారులు, ఫీల్డ్ ఆఫీసర్ సుజాతను సంప్రదించాలన్నారు.

## సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి

నర్సాపూర్, డిసెంబర్ 14: సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

చిలిపిచెడ్, డిసెంబర్ 14: చిట్కుల్ గ్రామానికి చెందిన బ్యాగరి పాపమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ ఆ కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియలకు రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు.

## పుస్తెమెట్టెలు అందజేత

రామాయంపేట, డిసెంబర్ 14: మండలంలోని కాట్రియాల గ్రామానికి చెందిన ద్యాగల స్రవంతి వివాహానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పుస్తె మెట్టెలను శనివారం అందజేశారు.

## దుండగుల దాడిలో మేక మృతి

చిన్నశంకరంపేట, డిసెంబర్14: దుండగుల దాడిలో మేక మృతి చెందినట్లు ఎస్సై నారాయణ శనివారం తెలిపారు. మండలంలోని ఎస్.కొండాపూర్ పంచాయతీ పరిధిలో ప్యాటగడ్డకు చెందిన ముత్యాలు మేకలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రాత్రి మేకల మందను తన ఇంటి ముందు ఉంచాడు. గుర్తు తెలియని వ్యక్తులు మేకల మందలోకి చొరబడి రెండు మేకలను తీవ్రంగా గాయపర్చారు. అందులో ఒక మేక మృతి చెందింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చేగుంట, డిసెంబర్ 14: ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని తపస్ జిల్లా కార్యదర్శి చల్లా లక్ష్మణ్ పేర్కొన్నారు. చేగుంటలో ఈ నెల 17న ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను తపస్ నాయకులు శనివారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఆవిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న బకాయి డీఏలను చెల్లించి, పీఆర్సీ ప్రకటించి, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ మండల శాఖా అధ్యక్ష కార్యదర్శులు రావుల వెంకటేశ్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, జిల్లా నాయకులు సురేందర్, దేశపతి, కృష్ణమూర్తి, రేఖ, సుమతి, అమరేశ్వరి, రమేశ్ తదితరులున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657

నర్సాపూర్: నారాయణపూర్ బాలికల గురుకులంలో వంటలు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కృషి

నర్సాపూర్, డిసెంబర్ 14: విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మండలంలోని నారాయణపూర్ సమీపంలో గల బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో డీఆర్డీవో శ్రీనివాస్‌రావుతో కలిసి కలెక్టర్ కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. కిచెన్ షెడ్, వంట పాత్రలు, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి గుణాత్మక విద్యను అందిస్తున్నామన్నారు.

### డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు: మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

మెదక్ అర్బన్, డిసెంబర్ 14: వసతి గృహాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచినట్లు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈ డైట్ మెనూ చాట్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుణాత్మక విద్య, నాణ్యమైన మెనూ అందించి ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు.

### మెదక్ పట్టణంలో..

కామన్ డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని మెదక్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ కళాశాలలో ఆర్డీవో రమాదేవి ప్రారంభించారు.

### ఏడుపాయలను పర్యాటక కేంద్రంగా మారుస్తా

పాపన్నపేట, డిసెంబర్ 14: ఏడుపాయల పుణ్యక్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. శనివారం వనదుర్గా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడుపాయల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరామన్నారు. భక్తుల కోసం సత్రాలు నిర్మిస్తామన్నారు. డైనేజీ, రోడ్లు, తాగు నీరు, ఘనపూర్ ప్రాజెక్టు ఆధునీకరణకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యేతో నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింలు, ఇంద్రసేనరెడ్డి, భరత్‌రెడ్డి ఉన్నారు.

### కౌడిపల్లి మండలంలో..

కౌడిపల్లి , డిసెంబర్14: కౌడిపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామల్లోని వసతి గృహాలు , రెసిడెన్షియల్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రణాళికను ఆవిష్కరించారు. మండలంలోని తునికి ఎంజేపీలో హైదరాబాద్ డీసీపీ చైతన్యకుమార్, డీఎల్‌పీవో సాయిబాబ, కౌడిపల్లి గిరిజన బాలుర హాస్టల్‌లో అదనపు కలెక్టర్ నగేశ్, గిరిజన గురుకులంలో ఎంపీడీవో శ్రీనివాస్, బీసీ హాస్టల్‌లో ఎంఈవో బాల్‌రాజ్, ప్రజాప్రతినిధులు తదితరులు ప్రారంభించారు.

మెదక్ అర్బన్: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

కౌడిపల్లి: గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేశ్